www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

06 మార్చి 2024

పేజీలు 8

నమస్తే తెలంగాణ

నిపుణ

Guide to Excellence

nipuna

Every Wednesday Free Suppliment




# కెరీర్ @ హాస్పిటాలిటీ

ఆతిథ్యం.. హాస్పిటాలిటీ.. ఎవర్ గ్రీన్ కెరీర్లలో ఒకటి. సాంకేతికంగా ప్రపంచం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. ఈ నేపథ్యంలో హాస్పిటాలిటీ, దాని అనుబంధ రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కరోనా తర్వాత పర్యాటక రంగం తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. మన దేశంలో కూడా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గుజరాత్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు టూరిజం కొత్త పుంతలు తొక్కుతుంది. దీనికి తోడు ఇటీవల కొత్తగా ఏర్పాటు అయిన, అవుతున్న ఆధ్యాత్మిక కారిడార్లతో టూరిజం మరింత విస్తరిస్తున్నది. పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో ప్రజల జీవనాధారం పర్యాటకమే అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. ఈ రంగం లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తుంది. ఈ రంగంలో ప్రొఫెషనల్స్ కొరత ఉంది. ఆతిథ్యం కోర్సులు చేసినవారికి మంచి వేతనాలతో అవకాశాలు వస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 80 జాతీయ, రాష్ట్రీయ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో బీఎస్సీ హాస్పిటాలిటీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో వివరాలు సంక్షిప్తంగా...

- **ఎన్‌సీహెచ్‌ఎంటీ:** నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ.
- **ప్రారంభం:** 1982
- **లక్ష్యం:** మొదట్లో దీన్ని కేంద్ర వ్యవసాయశాఖ పరిధిలో ప్రారంభించి తర్వాత టూరిజం శాఖ పరిధిలోకి మార్చారు.
- **ఏయే కాలేజీలు:** కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 21 ఐహెచ్‌ఎం, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని 30 ఐహెచ్‌ఎంలు, పబ్లిక్ సెక్టార్‌లోని ఒక ఐహెచ్‌ఎం, పీపీపీ పద్ధతిలో ఏర్పాటైన రెండు ఎస్‌ఐహెచ్‌ఎంలు, ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలోని 24 ఐహెచ్‌ఎంలలో ప్రవేశాలు కల్పించనున్నారు.

**ప్రవేశం కల్పించనున్న కోర్సు:** బీఎస్సీ (హాస్పిటాలిటీ & హోటల్ అడ్మినిస్ట్రేషన్)

- మొత్తం సీట్ల సంఖ్య 11,995
- ఇది మూడేండ్ల కోర్సు (ఆరు సెమిస్టర్లు), ఎన్‌ఈపీ - 2020 ప్రకారం అభ్యర్థులు నాలుగేండ్ల బీఎస్సీ ఆనర్స్ కోర్సు కూడా ఎంపిక చేసుకోవచ్చు
- ఈ ప్రోగ్రామ్‌లో విద్యార్థులకు ఆతిథ్య రంగానికి సంబంధించిన ప్రాక్టికల్ ల్యాబొరేటరీ వర్క్, ఫుడ్ అండ్ బేవరేజస్ సర్వీస్, ఫ్రంట్ ఆఫీస్ ఆపరేషన్ అండ్ హౌజ్ కీపింగ్‌తోపాటు హోటల్ అకౌంటెన్సీ, ఫుడ్ సేఫ్టీ, క్వాలిటీ, హెచ్ఆర్ మేనేజ్‌మెంట్, ఫెసిలిటీ ప్లానింగ్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్, టూరిజం మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌పై లోతైన అవగాహన కల్పిస్తారు.

## ఎవరు అర్హులు ?

- 10+2 లేదా ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణులు లేదా ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.

## పరీక్ష విధానం

- దేశవ్యాప్తంగా ఎన్‌సీహెచ్‌ఎం జేఈఈ-2024ని కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించనున్నది. దీని ద్వారా దేశంలోని సుమారు 80 విద్యాసంస్థల్లో ప్రవేశాలు కల్పిస్తారు.
- న్యూమరికల్ ఎబిలిటీ-30, రీజనింగ్ అండ్ లాజికల్ డిడక్షన్-30, జీకే&కరెంట్ అఫైర్స్-30, ఇంగ్లిష్ లాంగ్వేజ్-60, ఆప్టిట్యూడ్ ఫర్ సర్వీస్ సెక్టార్-50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 ప్రశ్నలు ఇస్తారు. కాలవ్యవధి మూడు గంటలు.

IHMH Institute of Hotel Management Hyderabad | ज.ने.वि. JNU

- ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీలో ఉంటుంది
- ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు ఒక మార్కు కోత విధిస్తారు
- పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది
- పరీక్ష కాలవ్యవధి 180 నిమిషాలు (ఉదయం 9 నుంచి 12 గంటల వరకు)



**ముఖ్యతేదీలు**

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 31 (సాయంత్రం 5 వరకు)
- **పరీక్ష తేదీ:** మే 11
- **వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/NCHM

కేశవపంతుల వేంకటేశ్వర శర్మ